## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ పి.నవీన్ రావు

## రిట్ పిటిషన్ నెం.20812/2018

**ఉత్తర్వు:**

మందమర్రి మునిసిపాలిటీలో పిటిషనరు ప్రజా ఆరోగ్య కార్యకర్తగా పనిచేయుచుచున్నారు. మందమర్రి పోలీసు వారిచే రిజిష్టరు చేయబడిన సెక్షన్లు 302 మరియు 307 ఐ.పి.సి క్రింద, క్రైమ్ నెం.127/2016లో పిటిషనరును నిందితునిగా పేర్కొనబడినాడు. తేదీ.08-08-2016న అతను నిర్బంధము లోనికి తీసుకొనబడినాడు మరియు 09-11-2016 వరకు అధీనములో ఉన్నాడు.తాను డ్యూటీ హాజరైనప్పటికీ,తనను డ్యూటీ నిర్వర్తించుటకు అనుమతింపబడలేదనునది పిటిషనరు యొక్క వ్యధ. డ్యూటీలో చేరుటకు నిరాకరించబడుట వలన, తనకు తీవ్ర ప్రతికూలత కల్గినది.తేది.28-07-2016 నుండి, అనుమతి లేకుండా డ్యూటీ నుండి పరారైనట్లుగా ఆరోపించుచూ కారణము చూపవలెనని నోటీసు తనకు అందచేయబడినదని,పిటిషనరు ఇంకనూ ప్రతివాదన చేసెను.తనను చట్టవ్యతిరేకముగా నేర పూరిత కేసులో పాల్గొనినట్లు, పోలీసు స్టేషన్ కు పిలువబడినట్లు మరియు నిర్బంధములోనితీసుకొనబడినట్లు పేర్కొనుచూ, తేదీ.20-11-2016న కారణము చూపమను నోటీసును, పిటిషనర్ తన వివరణను సమర్పించెను. అనేక నివేదనలు సమర్పించియుండినట్లు మరియు తెలంగాణ రాష్ట్ర, ఎస్.సి.లు మరియు ఎస్.టి కమిషనుకు ఫిర్యాదు చేసినట్లు,కానీ ఈ నాటి వరకు తనను డ్యూటీ లోనికి అనుమతించలేదని, పిటిషనరు హక్కు ప్రతిపాదించెను.అందువలన, ఈ రిట్ పిటిషను.

2. పిటిషనరు యొక్క విద్యావంతురాలైన న్యాయవాది శ్రీమతి కె.ఉదయశ్రీ, రెండవ ప్రతివాదులు మునిసిపాలీటీ కోవిద న్యాయవాది శ్రీ.ఎన్.ప్రవీణ్ కుమార్ మరియు ప్రతివాదులు 1 మరియు 3 పురపాలక శాఖ (టి.జి) ప్రభుత్వ న్యాయవాదులను, అలకించబడినారు.

3. పిటిషనరు యొక్క కోవిద న్యాయవాది ప్రకారము, పిటిషనర్ ఎన్.ఎం.ఆర్ గా ఉద్యోగములో ప్రవేశించినాడని; ఆయన ధీర్ఘ కాలము ఉద్యోగము నిర్వర్తించినప్పటికీ, అతని ఉద్యోగము క్రమబద్ధీకరించబడలేదు మరియు అందువలన అతను 25 మంది ఇతరులతో కలసి, క్రమబద్ధీకరించబడిన ఆఖరి గ్రేడ్ ఉద్యోగుల టైమ్ స్కేలు వేతనము కొరకు డబ్ల్యూ.పి.నెం.13088/1996 దాఖలు చేసెను.తేదీ.08-07-1996 ఉత్తర్వు ద్వారా, తేదీ 22-04-1994 జి.ఐ.ఓ.ఎం.ఎస్.నెం.212, ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యూ.పి.సి.నెం.111) శాఖ,ప్రకారము, క్రమబద్ధీకరణ కొరకు పిటిషనర్ల కేసును పరిశీలించవలసినదిగా ఆదేశించుచూ రిట్ పిటిషన్ను పరిష్కరించవలెను.ఫలితముగా, 8 సంవత్సరముల సర్వీసు, స్పెషల్ గ్రేడ్ పదోన్నతి వేతనము, 12 సంవత్సరముల స్పెషల్ గ్రేడ్ పదోన్నతి వేతనము, మరియు 1999/2005 మరియు 2016న సవరించబడిన వేతనము వంటి అన్ని క్రమబద్ధీకరించబడిన ఉద్యోగుల అన్ని ప్రయోజనములు, పిటిషను ఆమోదించబడినవి.అందువలన, అన్ని ప్రయోజనముల కొరకు తాను ఒక క్రమబద్ధీకరించబడిన ఉద్యోగినని ఆయన పేర్కొనేను.బెయిల్ మీద విడుదలైనప్పటికి,తనపై క్రిమినల్ కేసు పెండింగ్ లో ఉన్నదని తనను విధులలో చేరుటకు తిరస్కరించుట కారణము,కాజాలదని అతను పేర్కొనేను. కోవిద న్యాయవాది ప్రకారము

సస్పెన్షన్ ఉత్తర్వు ఇంత వరకు జారీ కాలేదని, అందువలన, పిటిషనరును సస్పెన్షనులో ఉన్నట్టుగా కూడా వ్యవహరించలేదు.

4. గౌరవ స్టాండింగ్ కౌన్సిల్ ప్రకారము, పిటిషనరు హత్య కేసులో ప్రమేయము ఉన్నందున, పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కేసు నుండి బయట పడనంత కాలము, అతను ఉద్యోగము చేయుటకు అర్హత కల్గియుండడు.

5. పైన పేర్కొన్న వాస్తవములు, పిటిషనరు హత్యరోపణలపై నిందితుడని, అదుపులోనికి తీసుకొనబడినాడని, మరియు దాదాపు 90 రోజులు నిర్భంధములో ఉన్నాడని, విశదము చేయుచున్నవిఅతనిని నిందితుడు-4గా చూపించుచూ పోలీసు ఆరోపణ- పత్రమును దాఖలు చేసినారు.క్రమ బద్ధీకరించబడిన ఉద్యోగిని కూడా,నిర్భందములోనికి తీసుకొనబడి మరియు 48 గంటలు కన్నా నిర్భంధములో ఉన్నట్లయితే అతను సస్పెషన్స్ లో ఉన్నట్లుగా పరిగణించబడును మరియు, పద్ధతి క్రమములో సస్పెన్షన్ ఉత్తర్వు జారీ చేయవల్సిన అవశ్యకత లేదు.ప్రస్తుత కేసులో, అన్ని ఆర్థిక ప్రయోజనములు ఇవ్వబడినప్పటికి, పిటిషనరు యొక్క సర్వీసు క్రమబద్ధీకరించబడలేదు.అందువలన, పిటిషనరును, క్రమబద్ధీకరించబడిన ఉద్యోగితో సమానముగా వ్యవహరింపవచ్చునా అను అంశమును, స్వతంత్ర కార్య వ్యవహారములో పరిశీలించవల్సి యుండును.

6. రిట్ పిటిషన్ ను బలపరుస్తూ వేసిన ప్రమాణ పత్రములో, పిటిషనరును, నేర పూరిత కేసులో పాల్గొన్నట్లు ఆరోపణపై, అతనిని ఉద్యోగం నుండి తొలగింపు వలన, జీవన

భృతి చెల్లించబడుతున్నదా లేదా అనునది, పేర్కొన్నబడలేదు. కేసు యొక్క వాస్తవములలో, అతనికి, కేంద్ర సంచాలకుడు మరియు పురపాలక పరిపాలనా శాఖ అప్పీలేట్ కమీషనరుకు, తనను విధులలోనికి తిరిగి చేరుటను ప్రార్ధించుచూ విన్నపము చేసుకొనుటకు స్వేచ్ఛ అనుమతించబడినది. అట్టి విన్నపము చేసిన, మీదట పురపాలక పాలన యొక్క ప్రాంతీయ సంచాలకుడు–4వ ప్రతివాది, దానినే పరిశీలించి, అటువంటి వినతి అందిన తేదీ నుండి 4 వారములలోపు, తగినటు వంటి ఉత్తర్వులు, నేరపూరిత చర్యల యొక్క ప్రస్తుత దశను కనుగొని, జారీ చేయవలెను.ఆ ప్రకారముగా రిట్ పిటిషన్ పరిష్కరించబడినది.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు మూసివేయబడినవి.

**న్యాయమూర్తి పి. నవీన్ రావు**

తేదీ: 13.07.2018